# మనసెరుగని మమత

**యెర్నేని జయలక్ష్మి**

"ఆడదిలే హృదయాన్ని కట్టివేసి కాపాడుకోవటమే మహిళా ధర్మం. ?ని బలి కావటం కాదు, వేదనాభరితమైన ?ధనతో జీవితాన్ని గడపటమే స్త్రీధర్మం... సౌఖ్యం కన్నా శీలం గొప్పది" చదవడం ?పే ఆలోచనలో పడింది సుజన.

"ఎంత ఆలోచించినా, ఎన్ని జీవిత కాలాలు శోధించినా అతి విచిత్రమైన మానవ స్వభావాలని, విభిన్నమైన మనస్త్వాలని పరిపూర్ణంగా అర్థంచేసుకోవటం కష్టం" అనుకుంది అంతవరకూ చదివిన పుస్తకాన్ని అవతల పెడుతూ. అందు నుంచి ఒక నీలిరంగు కవరు చిలిపిగా తొంగి చూస్తోంది.

"కనీసం ఉత్తరాలైనా వ్రాయరేమిటి? మీ శ్రీవారు ఆ మాత్రం ఊపిరాడ?యటం లేదా? మీరు నిత్యనూతన దంపతు?రా...." సుగుణ వేళాకోళాలతో నిండి ?యిన ఆ జాబుని అలాగే చూస్తూ వుండి పోయింది సుజన.

"పెళ్ళయిన రెండు సంవత్సరాలకే పుట్టింటిని మరీ యింత పూర్తిగా విస్మరించాలా? ఉభయ కుశలోపరి ?ంటూ రెండు ముక్కలు రాసి మొక్కుబడి చెల్లించుకోటమేగానీ, నీ సంసారం ఎలా వుందో కాస్త వివరంగా వ్రాస్తే నీ ?మ్మేం పోయిందమ్మా? నిన్ను చూడాలని కలవరిస్తూ మరీ మరీ రమ్మని అత్తయ్య మామగారూ అన్ని ఉత్తరాలు వ్రాసిన మరి?నా ఒక్కసారి వచ్చి చూసి పోకూడదూ? కన్న మమకారం చంపుకోలేక కూతురూ అల్లుడూ మాటవరసకైనా రమ్మని రాయకపోయినా అభిమానం విడిచి వస్తామని అత్తయ్య వ్రాస్తే సమాధానమే ఇవ్వలేదు? ఎంతకాలంగానో నిన్ను చూడాలని కలవరించి, ఎన్నో అబద్ధాలాడి సెలవు తీసుకుని వచ్చిన మీ అన్నయ్యతో కూడా ఇదివరలా చనువుగామాట్లాడలేదనీ, ?కంటే ప్రసాద్ బాగా మాట్లాడారనీ బాధపడుతూ ఏకాంతంలో చెప్పారు మీ అన్నయ్య. ?ని న్నెలా అర్థంచేసుకోవాలో నాకు తెలియటం లేదమ్మా. మా అందరికీ పెళ్ళిళ్ళు అవలేదా? మేము మాత్రం సంతోషంగా కాపురాలు చేసుకోవడంలేదా? అయినా కన్నవారినీ, పుట్టింటిమీద మమతలనీ వదులుకోలేదే...." నిష్ఠూరంగా వ్రాసిన వదిన ఉత్తరం గుర్తుకి వచ్చింది.

ఎక్కడ ఏ మాట పరుషంగా అంటే తనెక్కడ బాధపడిపోతుందో అని అమ్మా నాన్నా ఎంత మామూలుగా వ్రాస్తున్నా వాళ్ళ మనస్సులో ?గా ఇదే భావన, ఆవేదన ఉందని తనకి తెలుసు.

"నీ ఉత్తరాలు చూస్తే 'ఇదివరకటి మన సుజేనా అని ఆశ్చర్యంగా వుంది' అని మీ బావగారు అంటున్నారు. పెళ్ళయ్యాక ఆడపిల్లలింతే పూర్తిగా మారిపోతారు అని నేనంటే ఆయన ఒప్పుకోవటం లేదు 'సుజన ఎవరితో చెప్పుకోలేక లోలోపల ఏమైనా బాధపడుతుందేమో' అని నాకంటే ఎక్కువగా ఆరాటపడుతున్నారు. నాకు రావాలని వున్నా ఇప్పట్లో వీలుపడదు. మీ పెళ్ళయిన తరువాత ఇంతవరకూ మీరిద్దరూ మా ఇంటికి రాలేదు. ఈసారి కాదనకుండా తప్పకుండా వస్తారు కదూ! పిల్లలు 'పిన్ని' ఎప్పుడు వస్తుందని అడుగుతున్నారు. మమ్మల్నందర్నీ నిరాశ పరచవు కదూ" అంటూ అంత ఆప్యాయంగా వ్రాసిన అక్కయ్యకి తనేమని సమాధానం ఇస్తుంది?

"ఉత్తరాలు వ్రాయటం కూడా ఒక కళ. పేజీల తరబడి కులాసాగా నవ్విస్తూ సరదాగా వ్రాసేదానివి. అలాంటిది ఈమధ్య క్లుప్తంగా వ్రాస్తున్నావేమిటమ్మా?" అన్నయ్య ఆందోళన.

"నా సుఖ సంతోషాలకోసం పరితపించే ఆత్మీయులందరు వుండీ, ఏమీలేని ఎవరి అనురాగాన్నీ అందుకోలేని అభాగిని నయ్యాను" బాధగా కళ్ళు మూసుకుంది సుజన.

తన పెళ్ళయ్యాక క్రొత్తలో జరిగిన ఒక సంఘటన గుర్తుకి వచ్చింది. శ్రీవారి చిలిపి పనులు, తనమీద ఆయనకున్న అపారమైన అనురాగం, శ్రీమతిగా తను పొందుతున్న అందమైన అనుభూతులు, నూతన పరిసరాలు — ఇలా ఎన్నో విషయాలను మనసువిప్పి వ్రాసుకుంది తన ప్రాణానికి ప్రాణమైన సుగుణకి, అక్కయ్యకి.

మర్నాడవి పోస్ట్ చేయమని పనిమనిషికి యివ్వబోతూండగా ఆయన కల్పించుకుని తమ ఆఫీసు దగ్గర పోస్ట్‌చేస్తే త్వరగా అందుతాయంటూ తీసుకున్నారు. ఆయనకి తనమీదున్న అనురాగానికి శ్రద్ధకి ఆనాడెంతగా పొంగిపోయిందని?

మధ్యాహ్నం టేబుల్ సరుతూ వుండగా తనువ్రాసిన కవర్లు కనపడ్డాయి. ఆయన మతిమరుపుకి నవ్వుకుంటూ వాటిని తీసి, అలాగే విస్మయంగా చూస్తూ వుండిపోయింది. అతికించిన ఆ కవర్లు జాగ్రత్తగా విడదీసి వున్నాయి. తన ఆప్తులకి తను వ్రాసుకున్న జాబులని తనకి తెలియనీయకుండా చదివిన ఆయనని ఏ విధంగా అర్థం చేసుకోవాలా అని ఆలోచిస్తూ వుండిపోయింది సాయంత్రం అతను వచ్చేవరకూ.

"నేను వ్రాసిన ఉత్తరాలు చించి చదివారా?" చివరికి ఎలాగో అడిగింది సగం బిడియ పడుతూనే.

ఆయన దొరికిపోయినట్టు చూసి, అంతలోనే నవ్వేవారు. "ఓస్! అవా చూశాను. ఏం తప్పా?" అన్నారు చిలిపిగా.

తనేమంటుంది? తప్పని వేరే చెప్పాలా ఆయనకి? అంతలోనే నవ్వుతూ రెండు ఉత్తరాలు తీసి యిచ్చారు. ఎంతో సంతోషంతో ఆత్రంగా చించబోయింది. కానీ అవి అప్పటికే చించి ఉన్నాయి! మ్రాన్పడిపోతూ ఆయన్ని చూసింది.

"నీకంటే ముందు నేనే చదివాను" అన్నారు ఏదో పెద్ద ఘనకార్యం చేసినట్టు, నవ్వుతూ.

"నా ఉత్తరాలు నన్నడగకుండా చదవటం ఏమిటి?" వస్తున్న కోపాన్ని అణచుకుంటూ అడిగింది.

ఆయనెంతో తేలిగ్గా నవ్వేస్తూ తన భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరికి లాక్కుంటూ "మన మధ్య దాపరికాలేమిటి సుజా? ఒకరి ఉత్తరాలని మరొకరు చదువకూడదని నాకూ తెలుసు. కానీ మనిద్దరి మధ్యా నువ్వూ, నేనూ అనే భేద భావమే వుండ కూడదు. అందుకనే చదివాను" అన్నారు ఆప్యాయంగా ముంగురులు సవరిస్తూ.

ఆయన కళ్ళల్లో తన ప్రతిబింబాన్ని చూసుకుని సగం కరిగిపోతూనే "మరి నేను వ్రాసినవి కూడా చదివా రెందుకని" అని అడిగింది అమాయకంగా.

"నా గురించి మీ ఫ్రెండ్సుకి, మీ వాళ్ళకి ఏమని వ్రాశావో తెలుసుకోవా లనిపించింది. అందుకే దొంగతనంగా చదివేశాను" అన్నారు సున్నితంగా తన చెంపలని పెదవుల స్పృశిస్తూ. ఇంకా తనేమనగలదు? లోలోపల బాధపడి ఊరుకుంది. ఆయనకి తనపై వున్న అనురాగం అంతటిది అని సరిపెట్టుకోజూసింది. కానీ తను వ్రాసే ప్రతి ఉత్తరం చదువుతూ మీ అక్కయ్య అంటే నీకంత ఇష్టమా? మీ బావగారి దగ్గర నీకంత చనువుందా? వాళ్ళ పిల్లలంటే నీకంత అభిమానమా? సుగుణకి ఇలా వ్రాసేవేమిటి ఎంత స్నేహితురాలైతే మాత్రం మరీ ఇంత ఇదిగా వ్రాసుకుంటారు అని విమర్శిస్తూ వుంటే ఇంకా తనకి శ్రద్ధగా ఉత్తరాలు వ్రాయాలని ఏమనిపిస్తుంది? ఆయనకి తెలియకుండా పోస్టు చేయాలని ప్రయత్నిస్తే అదేదో తను చేయకూడని పనేదో చేసినట్టు బాధపడి కోపం తెచ్చుకున్నారు! అప్పటినుండి ముక్తసరిగా రెండు వాక్యాలు వ్రాసి అతికించకుండానే ఆయనకి పోస్టు చేయమని యివ్వటం అలవాటు చేసుకుంది.

ఎంత భార్యాభర్తలైనా, మనసులు ఒకటిగా కలిసిపోయినా ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు అర్థంచేసుకుని గౌరవించినప్పుడే ఆ ప్రేమ శాశ్వతంగా, సజీవంగా నిలిచిపోతుంది. ఎంతటి ఆప్తులైనా మన మధ్య గౌరవాలేమిటిలే అని నిర్లక్ష్యం చేస్తే ఎదుటివారి అభిమానం గాయపడుతుంది. ఇటి చిన్నవిగా కనపడే కొన్ని అల్పవిషయాలే చిలికి గాలివాన అయి యిద్దర్నీ చెరోవైపూ త్రోసేసి మధ్య దూరాన్ని పెంచుతాయి. ఇలాంటి స్వల్ప విషయాలని చాలామంది మరిచిపోతూ వుంటారు.

అదే మాట వినపడగానే అప్రయత్నంగా లేచి కిటికీ దగ్గర కెళ్ళి నిలబడింది సుజన. పిల్లలంతా గోల చేస్తూ ఒకరి నొకరు తోసుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ వస్తూంటే అలాగే చూస్తూ నిలబడిపోయింది.

రెండేళ్ల వైవాహిక జీవితంలో తన మనస్సుని జీవితాన్ని కలిచివేసిన సంఘటనలు ఒక్కొక్కటిగా మనఃఫలకంమీద కదులుతూంటే బాధగా నిట్టూర్చింది సుజన.

ఎదురింటి డాక్టరుగారిపిల్లలు రాజా, సుధ ఎంతో సరదాగా వుంటారు. ఉంగరాల జుత్తుతో అందంగా, ఆరోగ్యంగా వుండి రాజా స్కూలునుండి రాగానే టిఫిను తీసుకుని తన దగ్గరికి పరిగెత్తుకుని వచ్చేవాడు. వెనుక సుధ 'ఆంటీ' అని పిలుస్తూ. రంగురంగుల గౌన్లలో రకరకాల ఫాషన్లలో రోజుకొక రకంలో బొమ్మలా తయారయి వచ్చేది. వాళ్ళతో కబుర్లు చెబుతూ ఆడుకుంటూ తను తాను మరిచిపోయేది. అది ఆయనకు నచ్చేదికాదు 'ఎప్పుడూ ఏమిటా పిల్లలతో' అంటూ విసుక్కునేవారు. ఆయనకి పిల్లలంటే అంత యిష్టంలేదు కాబోలని సరిపెట్టుకునేది.

ఒకరోజు 'ఆంటీ' 'ఆంటీ' అంటూ యిద్దరూ పరిగెత్తుకుని వచ్చారు. "మరే ఆంటీ మమ్మీ డాడీ నన్నూ సుధని తీసికెళ్లకుండా పిక్చరుకి ఎల్లిపోయాలు" అన్నాడు ఫిర్యాదు చేస్తున్నట్టు రాజా.

"ఊం... ఆంటీ...." అన్నలా తనూ బోలెడు కబుర్లు చెప్పేయాలని ఆరాటపడిపోతూ వచ్చీరాని మాటలతో చక్రాల వంటి కళ్ళు తిప్పుతూ చెప్పబోతున్న సుధని ముద్దెట్టుకుని ఒడిలో కూర్చోబెట్టుకుంది. రాజా పక్కనే కూర్చుని యింకేమిటో కబుర్లు చెబుతున్నాడు.

"ఫ్రెండ్సులకి. ఇంకెక్కడా చోటు లేదా ఆడుకోవటానికి" గట్టిగా కసురుకుంటూ వచ్చిన ఆయన్ని చూసి పసివాళ్ళతోపాటు తనూ ఉలిక్కిపడి తెల్లబోయి చూసింది.

"వాళ్ళ పిక్చర్లకీ, షికార్లకీ వెళుతూ పిల్లల్ని ఇతరుల ఇంటిమీదకి తోలారన్న మాట" అన్నారు చికాగ్గా తనవైపు చూస్తూ.

అర్థంలేని ఆయన విసుగూ కోపం చూసి తనకీ కోపం వచ్చింది. "వాళ్ళ ఆయా ఇంటి కెళ్ళి డాక్టరుగారితో చెప్పదూ? వాళ్ళేమైనా పిల్లల్ని చూడమని నాకు చెప్పి వెళ్ళారు కనుకనా మీరు విసుక్కోవటానికి" అంది కోపంగా.

తన కోపం చూసి మరింత విసుక్కుంటూ వెళ్ళిపోయా రాయన.

"ఆంటీ ఎల్తున్నాం" అంటూ లేచాడు రాజా.

"మమ్మీలేదుగా. యింకొద్దిసేపుయిక్కడే ఆడుకోండి బాబూ" అని తను బతిమాలుతున్నా వినకుండా "అంకుల్ కోప్పలతాలు ఆంటీ. ఆయా వుందిగా" అంటూ సుధ చెయ్యి పట్టుకున్నాడు రాజా.

డబ్బా తీసి బిస్కట్లు యిచ్చింది. సుధ అమాయకంగా తీసుకుబోతుంటే రాజా వారించి "వద్దు చెల్లీ. మనింట్లో చాలా వున్నాయిగా" అంటూ లాక్కెళ్ళిపోయాడు. కనుమరుగయ్యే వరకూ కన్నీళ్ళతో వాళ్ళనే చూస్తుండి పోయింది తను.

ఆ పసివాడి కున్న పాటి అభిమానం లేకనేనా భర్త నవ్వితే నవ్వుతూ తిడితే ఏడుస్తూ పడివుండేది స్త్రీ? ఆలోచిస్తూ అక్కడే కూర్చుండి పోయింది.

అంతలో అసలేమీ జరగనట్టే, దుస్తులు మార్చుకుని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ వచ్చి "ఆకలేస్తోంది సుజా. టిఫిను పెట్టు" అన్నారు చాలా మామూలుగా.

వంటమనిషిని పిలవబోయి, తను పెడితే కానీ సరిగ్గా తినరని. ముభావంగా లేచి ఒక ప్లేటులో పెట్టి ఆయన ముందుకి తోసి, కిటికీలోనుండి బయట ఎక్కడికో శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది.

"అమ్మగారూ, కాఫీ!" ట్రేతో లోపలికి రాబోయి ఆశ్చర్యంగా అక్కడే నిలబడి పోయింది వంట మనిషి.

"ఏమిటా" అని తల తిప్పి చూసింది. ఆయనముందు ప్లేటు పెట్టినట్టుగానే వుంది. తనవైపే తదేకంగా చూస్తూ కూరున్నారు. తను కలవరపడుతూ "టిఫిన్ తీసుకోలేదేం" అంది.

"నీకేది ?" అన్నారాయన అలాగే చూస్తూ.

అయిష్టంగానే ఇంకో ప్లేటులో పెట్టుకుంది. లేకపోతే ఆయన తినరు. ఆడది ఏదైనా భరిస్తుంది కానీ భర్త ఆకలితో వుండటం మాత్రం సహించలేదేమో !

"నామీద కోపం వచ్చింది కదు సుజా" పత్రికేదో తిరగవేస్తూ ముభావంగా వుండుకున్న తన దగ్గిరికి వస్తూ అడిగారు

"పగలంతా ఆఫీసులో పని చేసి అలసిపోయి సాయంకాలం వచ్చేసరికి నువ్వు చిరునవ్వుతో దగ్గరికి రావలసింది పోయి ఎవరో పిల్లలతో ఆడుకుంటూ నేను వచ్చి అయిదు నిముషాలయినా నాకేసి తలఎత్తి అయినా చూడకపోతే మరి నా కెలాగుంటుంది? నాతో గడపవలసిన అందమైన సాయం సమయాలు వాళ్ళతో పాటు చిన్నపిల్లలా కేరింతలు కొడుతూ గడపడం నాకేమీ బాగుండదు" అమాయకంగా మనస్సు విప్పి చెబుతూ నిర్మలంగా, ఆప్యాయంగా తనని చూస్తున్న ఆయనలో తనే దోషం ఎంచగలదు ?

"బావుంది. రేపు మనకీ పిల్లలు పుడితే ఇలాగే అంటారా ?" అంది సిగ్గుతో బరువుగా వాలిపోతున్న కనురెప్పలని పైకెత్తాలని విశ్వప్రయత్నం చేస్తూ.

ఆయన చిలిపిగా నవ్వుతూ తనని దగ్గరికి తీసుకోలేదు సరికదా, తనకి మరింత దూరంగా జరిగి సూటిగా చూస్తూ.

"వద్దు సుజా. అసలు మనకి పిల్లలే వద్దు. పరాయి పిల్లలంటేనే ప్రాణాలు విడుస్తూ వాళ్ళతో ఆటపాటల్లో మునిగిపోయి నన్నుకూడా నిర్లక్ష్యం చేస్తున్నావు. ఇంకా నీకే పిల్లలు పుడితే—అప్పుడు పూర్తిగా నన్ను మరిచిపోతావు. ఏదో మొక్కుబడిలా నా దగ్గరికి వచ్చి పలకరించి వెళ్ళిపోతావు. ఇరవై నాలుగు గంటలూ వాళ్ళ ఆలనా పాలనా చూస్తూ ఆటపాటల్లో మునిగిపోతే నేనేమయి పోవాలి ? అందుకే మనకి పిల్లలు వద్దు. ముందు ముందు పుట్టకుండా జాగ్రత్త పడదాం" అన్నారు ఆవేశంగా.


బెడేకర్స్ ఊరగాయలు,
అప్పడాలు, మసాలా దినుసులు
మీ కుటుంబానికి
ప్రీతికరమైనవి.
పరిశుభ్రమైన దినుసులు,
శాస్త్రీయమైన పద్ధతి,
ప్రత్యేకమైన రుచి
వాటినే ఎన్నుకొనుటకు
అసలైన కారణము.
బెడేకర్ మసాలేవాలే,
ముగ్భత్, బొంబాయి-4.


